అమిత్ షా పర్యటనకు నిరసన తెలపండి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించకుండా కేంద్రమంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించడం సరికాదని, ఈనెల 11న పర్యటన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు జంగాల అజయ్ కుమార్, పాశం రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాజధాని నిర్మాణానికి నిధులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రైల్వే జోన్‌లకు నిధులు కేటాయించకుండా కేంద్రం మొండి చేయి చూపిందని, రాష్ట్రాల హక్కులు కాలరాస్తూ కేంద్రమంత్రి రాష్ట్రంలో పర్యటించడం సరికాదని చెప్పారు. దేశంలో ప్రజల మధ్య మత కలహాలు రెచ్చగొడుతూ, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే చర్యలను కేంద్రం చేపడుతుందని, దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలుగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకకు కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని, ఈ విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని, అమిత్ షా ఈనెల 11న విశాఖ పర్యటన సందర్భంగా ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే కిలారిని కలిసిన డీఎం

విశాలాంధ్ర-పొన్నూరు : ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ అజిత కుమారి శుక్రవారం గుంటూరులోని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. నష్టాల్లో ఉన్న పొన్నూరు డిపోను లాభాల బాటలో పెట్టేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎం అజిత కుమారిని ఎమ్మెల్యే అభినందించారు.

సీపీఐ సభ్యుడు చల్లా దుర్గారావు మృతి

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ సభ్యుడు చల్లా దుర్గారావు(40) ప్రమాదవశాత్తు శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి స్థానిక పెదకాకాని రోడ్డు 57వ వార్డులోని గణేష్ నగర్‌లో ఉన్న దుర్గారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చల్లా మరియదాసు, ఏడుకొండలు, శివ, దుర్గారావు, వేముల ఆనందమ్మ, బత్తుల సామ్రాజ్యం, చల్లా మారయ్య, చల్లా సెల్వి రాజు, సెల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శరద్‌పవార్‌కు జడ్ ప్లస్ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు : నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ చీఫ్, దేశంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతులు గల సీనియర్ నేత శరద్‌పవార్‌కు ప్రాణహాని కలిగిస్తామంటూ బెదిరింపులు... ఆయన కుమార్తె ఎంపీ సుప్రియా సూలేకు ఈమెయిల్స్, వాట్సప్ మెసేజ్‌లు రావడం దురదృష్టకరమని, ఈ విషయమై కేంద్ర హోంశాఖ కలుగజేసుకొని బెదిరింపులకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ ఛైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే శరద్‌పవార్‌కు జడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర, మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఘటనపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకొని ప్రాణహాని ఉన్న కారణంగా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏడీఏగా రామకోటేశ్వరి నియామకం

విశాలాంధ్ర-పొన్నూరు: వ్యవసాయ సబ్ డివిజన్ సంచాలకులు (ఏడిఏ)గా వి.రామకోటేశ్వరి శుక్రవారం కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాపట్ల డీఏవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ పొన్నూరు ఏడిఏగా బదిలీ అయినట్లు తెలిపారు. సబ్ డివి జన్ పరిధిలో రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను రైతులకు అందిస్తూ వారికి ఆర్థిక పరిపుష్టి చేకూర్చేందుకు కృషి చేస్తానన్నారు.

న్యాయవ్యవస్థపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-తెనాలి : న్యాయవ్యవస్థపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ ఏపిపి సుకుమార్ అన్నారు. స్థానిక టాలెంట్ ఎక్స్‌ప్రెస్ కార్యాలయంలో శుక్రవారం 4వ ఎయంయం, జెవినెల్ జస్టిస్ బోర్డ్ కోర్టు గుంటూరు సీనియర్ ఏపిపిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సుకుమార్ అభినందన సభ జర్నలిస్ట్ నేత కనపర్తి రత్నాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభలో సుకుమార్ మాట్లాడుతూ సత్వర న్యాయం జరగాలంటే సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. వృత్తిపరంగా కేసుల సత్వర పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తొలుత సుకుమార్‌ను రత్నాకర్, జర్నలిస్టులు జి.ప్రభాకరరావు, యం.సుబ్బారావు, పి.పున్నయ్య, సి.హెచ్.చంద్రశేఖర్, న్యాయవాది మధుకర్, పి.రమేష్, సంజయ్ తదితరులు ఘనంగా సత్కరించారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా శుక్రవారం ఉదయం కథలు చదివించటం, కథలు చెప్పించటం, విద్యార్థినీ, విద్యార్థులచే లూడో, చెస్, బిజినెస్, వైకుంఠపాళి మొదలైన గేమ్స్ ఆడించటమైందని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బత్తుల దేవానంద్ పేర్కొన్నారు. అలాగే పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్, పేయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్టోరీ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నేర్పించటం జరిగిందని, మే నెల 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరాల నందు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ముగింపు రోజు అయిన జూన్ 11న బహుమతుల ప్రధానం జరుగుతుందన్నారు.

ప్రజల పక్షాన మాట్లాడితే అసత్యాలా..?

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజలు తన మీద ఎంతో నమ్మకంతో రెండుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నుకుంటే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించటంలోనూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలోనూ విఫలమైంది కాక గెలిపించిన ప్రజలనే నాశనమైపోవాలని శాపనార్థాలు పెట్టడం ఎమ్మెల్యే ముస్తఫాకు తగదని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి విమర్శించారు. జనసేన పార్టీ నేతలు తనను దుర్భాషలాడారు అంటూ గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు ముస్తఫా చేసిన వ్యాఖ్యలను ఆయన శుక్రవారం తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన మాట్లాడితే అసత్యాలు మాట్లాడినట్లా అని ప్రశ్నించారు. అభివృద్ధి చేస్తామంటే జనసేన సహకరిస్తుందని, మసిపూసి మారేడు కాయ చేస్తా ఉంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. జనసేన నేతలు ముస్తఫాని దుర్భాషలాడారన్నది అవాస్తవమన్నారు. తొమిదేళ్ళు ఎమ్మెల్యేగా ఉంటూ నియోజకవర్గంలో ఇప్పటివరకు చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ నడిబొడ్డులో ఉండే బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ఇన్నాళ్ళలో ఒక్క బొచ్చె మట్టి అన్నా పోశావా అని ధ్వజమెత్తారు. ఎంతోమంది క్రీడాకారులకు, ప్రజలకు ఉపయోగపడే స్టేడియం నిరుపయోగంగా పడి ఉంటే అభివృద్ధి చేద్దామన్న ఆలోచనే కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ ఇప్పటికైనా గెలిపించిన ప్రజలకు సేవాలందించాలని హితవుపలికారు.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు తోడు కరెంటు కోతలా...

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆగ్రహం

విశాలాంధ్ర-గుంటూరు : నగర ప్రజలు ఒకపక్క వేసవి ఉష్ణోగ్రతతో సతమతమవుతున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు మాత్రం రోజుకి ఒక్కొక్క ప్రాంతంలో మూడు నుంచి నాలుగు గంటలపాటు కరెంటు కోత విధించటంపై సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను ఉన్నాను... నేను విన్నాను... నేను చూశాను అన్న నినాదంతో గత ప్రభుత్వం పెంచిన విద్యుత్తు చార్జీలను ఎండగట్టి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం నేడు అదే కరెంటు చార్జీలను పెంపుదల చేయటం ప్రజలపై మరింత భారాన్ని మోపటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్ చార్జీలు, యూజర్ చార్జీలు వసూలు చేయటానికి ఈ ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులు ప్రయత్నించటంపై సీపీఐగా ఖండిస్తున్నామని అన్నారు. 24 గంటలు కరెంటు కోత లేకుండా కరెంటు సరఫరా చేయాలని, ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించుకోవాలని ఇప్పటికీ వేసవి ఉష్ణోగ్రతతో ప్రజలు అనేక ఇబ్బందులు పాలవుతున్న నేపథ్యంలో నూతనంగా ఈ కరెంటు బిల్లులను పెంచడం చాలా దారుణమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం కరెంటును సరఫరా చేయటానికి తగిన ఏర్పాట్లు చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున సీపీఐ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయాలను ముట్టడి చేయటానికి సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో-గుంటూరు : సీఆర్డీఏ పరిధిలోని పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్‌లలో జూలై 8 తేదీ నాటికి ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి సీఆర్డీఏ పరిధిలోని పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్‌లలో ఇళ్ళ నిర్మాణాలపై గృహనిర్మాణ శాఖ, రెవెన్యూ, మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కారణాల వలన సీఆర్డీఏ పరిధిలోని పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్‌లలో లబ్ధిదారులకు ఇంటి స్థలాలు పంపిణీ ఆలస్యంగా జరిగినందున ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించిన పనులను అత్యధిక ప్రాధాన్యతతో యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు సర్వేకోడ్, ఆప్షన్ 3 ఇళ్ళకు సంబంధించి కాంట్రాక్టర్లతో ఎంఓయూలు, బ్యాంక్ అకౌంట్‌లు ప్రారంభించటం, జియో ట్యాగింగ్ ప్రక్రియలను నిర్దేశించిన తేదీ నాటికి ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. డ్వాక్రా సంఘాల్లోని లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రూ.35 వేల రుణం అందించేందుకు మెప్మా, డీఆర్డీఏ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లే అవుట్‌లలో ఇళ్ళ నిర్మాణానికి అనుగుణంగా నీటి సౌకర్యం కోసం బోర్లు ఏర్పాటు, విద్యుత్ అవసరాలకు సంబంధించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధంచేసి అనుమతులు తీసుకొని పనుల నిర్వహణకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఇంటి స్థలాలు కేటాయించిన లబ్ధిదారులకు సంబంధించిన ప్రాంతాలైన పెదకాకాని, మంగళగిరి, తాడేపల్లి, తుళ్ళూరు తహశీల్దార్లు, ఎంటీఎంసీ మున్సిపల్ అధికారులు హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ఇళ్ళ నిర్మాణాల పనులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. హౌసింగ్ ఈఈ శంకరరావు, ఎంటీఎంసీ కమిషనర్ శారదా దేవి, మెప్మా పీడీ వెంకట నారాయణ, తహశీల్దార్లు రాంప్రసాదు, ఫణీంద్రబాబు పాల్గొన్నారు.

ఉద్యమాలే ఊపిరిగా పోరాడుతున్న ఏకైక సంఘం ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు : ఉద్యమాలే ఊపిరిగా- పోరాటాలే స్ఫూర్తిగా గత 76 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం ఎస్టీయూ అని ఎస్టీయూ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు అన్నారు. ఎస్టీయూ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరు ఎస్టీయూ భవన్ వద్ద ఎస్టీయూ జెండాను సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 జూన్ 9న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలనకి వ్యతిరేకంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధన కోసం ఆవిర్భవించిన సంఘము ఎస్టీయూ అని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థానంలో 76 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుందన్నారు. సివిల్ సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం ఉన్న సంఘం ఎస్టీయూ అని తెలిపారు. జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలను రెండు కళ్ళుగా భావించి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు విశేష కృషి చేసిన సంఘం ఎస్టీయూ అని అన్నారు. ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాలకు మాతృక, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక సంఘం ఎస్టీయూ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.అంబరీష్యుడు, ఆర్థిక కమిటీ సభ్యులు వాసిమళ్ల ప్రసాదరావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల పెదబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు షేక్ బాజీ, డీఏ జోసెఫ్, ఎంపీ సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు పేరేచర్ల శ్రీనివాసరావు, జి.జోజప్ప, గుంటూరు ఏరియా కార్యదర్శి కె.అనిల్ కుమార్, హెడ్ క్వార్టర్ కన్వీనర్ వై.శ్యాంబాబు, నాయకులు కెనడీ, ప్రసాద్, డేవిడ్, శ్రీనివాస్, సుబ్బారెడ్డి, వెంకట్రావు, లక్ష్మయ్య, మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు టీడీపీ మ్యానిఫెస్టో భరోసా

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా, ఆర్థికంగా పేదలను సుసంపన్నులను చేసేలా అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తూ, ఆచరణాత్మకమైన పథకాలను తెలుగుదేశం పార్టీ ప్రకటించిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జి మొహమ్మద్ నసీర్ అహ్మద్ అధ్యక్షతన గుంటూరు తూర్పు నియోజకవర్గ భవిష్యత్తుకు గ్యారంటీ చర్చా వేదిక కార్యక్రమం జరిగింది. నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలపై 'భవిష్యత్‌కు గ్యారంటీ' పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రణాళికలోని మొదటి అంకంగా ప్రకటించారని అన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో అమలు సాధ్యమేనని, దీనిపై అనుమానాలుంటే వైసీపీ నేతలు తమతో చర్చలకు రావాలని వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిపెస్టో కరతపత్రాన్ని ప్రతి ఇంటికి పంచి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, తూర్పు ఇంచార్జి నసీర్ అహ్మద్ మాట్లాడుతూ టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పథకాల పట్ల అన్నీ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే.. వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ కార్యక్రమంలో దాసరి రాజామాస్టారు, చిట్టాబత్తిన చిట్టిబాబు, గోళ్ళ ప్రభాకర్, వేములకొండ శ్రీనివాస్, కార్పొరేటర్లు యల్లావుల అశోక్, ముప్పవరపు భారతి, పోతురాజు సమతా, షేక్ హుస్సేన్ బాషా, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీడ్ టు సీడ్ కిట్స్ అందించేందుకు చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ప్రకృతి వ్యవసాయ చేస్తున్న ఎస్సీ రైతులందరు ప్రధానమంత్రి అనుచిత జాతీ అభ్యుదయ యోజన (పీఎంఏజేఏవై)పథకం ద్వారా సీడ్ టు సీడ్ కిట్స్, ఇతర పరికరములు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో ప్రధాన మంత్రి అనుచిత జాతీ అభ్యుదయ యోజన క్రింద సీడ్ టు సీడ్ కిట్స్ ఇతర పరికరములు అర్హులైన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులకు ఇచ్చుటకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీయంఏజేఏవై ద్వారా సీడ్ టు సీడ్ కిట్స్ అందించడానికి గుర్తించిన 615 మంది ఎస్సీ రైతుల వివరాలను మండలాల వారీగా అందించాలన్నారు. వీరందరికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పట్టాదారు పాసు పుస్తకాలు లేదా సీసీఆర్సీ కార్డులు వ్యవసాయ, రెవెన్యూ అధికారుల ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులముల సేవా సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకులు టి.ప్రేమ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు , ఏపీసీఎన్ ఎఫ్ డిపిఓ రాజ కుమారి , ఏపీసీడ్స్ డియం జి. సుబ్బయ్య , ఆగ్రోస్ ఇంజనీర్ అశ్విని కుమార్, అడిషనల్ డీపీఎం జానకి, ఎస్సీ కార్పొరేషన్ సహాయ కార్యనిర్వాహక అధికారి అంకయ్య పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇవ్వకుంటే ఆత్మహత్యలే

విశాలాంధ్ర-మంగళగిరి: తమకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వకపోతే ఆత్మహత్యే శరణ్యమని 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లు తెలిపారు. కర్నూలు, పులివెందుల, నెల్లూరు ప్రాంతాలకు చెందిన డీఎస్సీ టీచర్లు శుక్రవారం ఐబీఎన్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. గత 25 సంవత్సరాలుగా తాము పోరాడుతున్నప్పటికీ నేటికీ న్యాయం చేయలేదని, 4,072 మందికి ఉద్యోగాలు ఇచ్చి మిగిలిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వికలాంగ మహిళలకు మొండి చెయ్యి ప్రదర్శించారని ఆవేదన చెందారు. ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే మూకుమ్మడి ఆత్మహత్యలకు పాల్పడతామని దీనికి కారణం విద్యాశాఖ మంత్రి అని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి సొంత జిల్లాలో అందరికీ పోస్టింగులు ఇచ్చుకొని మిగిలిన రాయలసీమ జిల్లాలకు రిక్త హస్తం చూపారని మండిపడ్డారు. నెల్లూరుకు చెందిన శ్రీనివాస రావు, కర్నూలుకు చెందిన రంగస్వామి, పులివెందులకు చెందిన రమేష్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉద్యోగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పట్ల రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని పారా మెడికల్ రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నగరంపాలెంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రత్నాకర్ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఉద్యోగుల విశ్రాంత జీవనానికి పూర్తి భరోసా కల్పిస్తూ జీపీఎస్ తేవడం, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, వైద్య విధాన పరిషత్‌ను ప్రభుత్వంలో విలీనం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. అలాగే కొత్తగా 6,840 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని చేసిన మంత్రివర్గ నిర్ణయాలకు రాష్ట్రమంతా ఉద్యోగులలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పారా మెడికల్ కార్యదర్శి జైనాభి, ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, జాయింట్ సెక్రటరీ విజయ్, జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

11న పునీత ఆంతోని వారి వార్షిక మహోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 11న పునీత ఆంతోని వారి పుణ్యక్షేత్రంలో పునీత వారి వార్షిక మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు పునీత ఆంతోని వారి పుణ్యక్షేత్ర విచారణ గురువు, రెక్టార్ ఫాదర్ పి.రాజారెడ్డి తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం పుణ్యక్షేత్రంలో మహోత్సవానికి సంబందించిన కరపత్రాలు, గోడప్రతుల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 11న పునీత ఆంతోని వారి వార్షిక మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని, ఈ వార్షికోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది కథోలిక్ విశ్వాసులు పాల్గొంటారని పేర్కొన్నారు. రెవరెండ్ ఫాదర్ జెన్ని మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ఆంతోని వారి పుణ్యక్షేత్రంలో దివ్యబలి పూజ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ గురువు ఫాదర్ ఉప్పుటూరి రవీంద్ర, కౌన్సిల్ సభ్యులు ఎస్.జి ప్రకాశరావు, జేజే సుధీర్‌బాబు, వై.సుదర్శన్, జి.దేవ సహాయం, ఎం.ప్రకాశరావు, దేవయ్య, మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత సమస్యలు పరిష్కరించాలని 19న కలెక్టరేట్ల వద్ద ధర్నా

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలో పనిచేస్తున్న చేనేత కార్మిక సంఘాలు ఉద్యమ బాట పట్టాలని చేనేత ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని శుక్రవారం మంగళగిరి నగరంలోని పోట్లాబత్తుని వెంకటేశ్వరరావు కళానిలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పిల్లలమర్రి బాలకృష్ణ అధ్యక్షత వహించి ప్రసంగించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ చేనేత సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో జూన్ 19న 26 జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి స్పందనలో వినతిపత్రాలు సమర్పిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ.2.70 లక్షల కోట్లలో రూ.200 కోట్లు మాత్రమే చేనేతకు కేటాయించారన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్లో రూ.45 లక్షల కోట్లు కేటాయిస్తే రూ.200 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఈ కేటాయింపుల్లో ప్రభుత్వం నిర్లక్ష్యమే కాకుండా చేనేతకు అవమాన పూరిత వైఖరికి నిదర్శనమని అన్నారు. ఉద్యమ కార్యక్రమాన్ని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో వివిధ సంఘాలను భాగస్వాములుగా చేసి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, ఏఐటీయూసీ, రాష్ట్ర చేనేత జన సమైక్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం అన్ని సంఘాలు కలుపుకొని చేనేత డిమాండ్లను సాధించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రామనాథం పరమేశ్వరరావు, పుచ్చల నాగేశ్వరరావు, జొన్నాదుల వరప్రసాదరావు, రావెల శివ సత్యనారాయణ, పోట్ల బత్తుని లక్ష్మణరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, డోకుపర్తి రామారావు, కూరపాటి కోటేశ్వరరావు, కౌతవరపు వెంకటేశ్వరరావు, బత్తూరి మోహనరావు, బత్తుల గిరి, దామర్ల మల్లేశ్వరరావు, గజవల్లి వెంకటకృష్ణ, యు.దుర్గాప్రసాద్, భీమిశెట్టి బాలేశ్వరరావు, సాధువు నరసింహారావు, దొడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

కలం యోధుడు కామ్రేడ్ బొల్లిముంత

విశాలాంధ్ర-తెనాలి : అభ్యుదయ సాహిత్యంలో అవిరళవ కృషి చేసి, సమాజంలో వున్న అంటరానితనం రూపుమాపాలని మనుషులు మారాలి, కాలం మారింది, కళ్యాణ మండపం చిత్రాలతో ఈ సామాజిక అసమానతలపై తిరుగుబాటు చేసిన బొల్లిముంత శివరామకృష్ణను మనం సదా స్మరించుకోవాలని వక్తలు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, తెనాలి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి దేవరపల్లి నీలాంబరం పర్యవేక్షణలో శుక్రవారం తెనాలి మండలం కఠెవరం గ్రామంలో బొల్లిముంత శివరామకృష్ణ 19వ వర్ధంతి సభ జరిగింది. ఆ గ్రామ యువకులు, మహిళలు సభను ఏర్పాటు చేశారు. సభకు ఉపాధ్యాయ రాష్ట్ర నాయకుడు కనపర్తి బెన్‌హర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, బొల్లిముంత కమ్యూనిస్టుగా, అభ్యుదయ రచయితగా, నిరాడంబరతకు నిలువుటద్దంగా జీవించిన మహోన్నత వ్యక్తి అని ఆయనకు నివాళులర్పించారు. ప్రజానాట్యమండలిలో భాగంగా కథలు, నాటికలు, భూభాగోతం, సినీ సంభాషణలు మాత్రమే కాక ఉత్తమ కమ్యూనిస్టుగా ఆయన జీవితం ఆదర్శమన్నారు. దళితవాడలలో నివశించే వారి స్థితిగతులు మార్చాలని ఎంతో కృషి చేసిన బొల్లిముంత దళితవాడలు అక్కున చేర్చుకున్నవని, ఆయనను స్మరించుకోవడం చాలా అవసరమని అన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దేవరపల్లి నీలాంబరం మాట్లాడుతూ, సమసమాజ స్థాపనే ధ్యేయంగా తన జీవిత లక్ష్యంగా ఎంచుకుని ఆ కృషితో తన జీవితాన్నే అర్పించిన ధన్యజీవి బొల్లిముంత అన్నారు. గ్రామీణ ప్రాంతంలో భవిష్యత్తులో ఆయన స్ఫూర్తిగా తీసుకుని విస్తృతంగా ప్రజానాట్యమండలి కార్యక్రమాలను నిర్వహిస్తామని, మరలా ఎర్రజెండా రెపరెపలు గ్రామాలలో చూస్తామని ఆకాంక్షలు వెల్లిబుచ్చారు. కార్యక్రమంలో డా.పి.యోహాను, రంగిశెట్టి రమేష్, బెల్లంకొండ వెంకట్, కంచర్ల ఏడుకొండలు, కంచర్ల చంద్రశేఖర్, కంచర్ల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. దేవరపల్లి, నీలాంబ్రం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అంబేద్కర్ యూత్ వందన సమర్పణ చేశారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

మలేరియా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక గంగానమ్మపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మలేరియా ఫైలేరియా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మలేరియా మాసోత్సవ అవగాహన సమావేశం జరిగింది. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వట్టిప్రోలు మౌనిక కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మన పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమలు పుట్టకుండా, పూర్తి వస్త్రధారణ, దోమతెరలు వాడుకొనుట ద్వారా దోమలు కుట్టకుండా కాపాడుకోవచ్చునని తెలియజేశారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా, డెంగి, చికెన్ గునియా, బోదకాలు, మెదడువాపు, జికా వైరస్ తదితర వ్యాధుల బారిన పడకుండా, రక్షణ పొందవచ్చని ప్రజలకు అవగాహన కలుగజేశారు. ఎవరైనా జ్వరంతో బాధపడితే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గాని ఉచితంగా పరీక్షలు చేయించుకుని తగిన వైద్య సహాయం పొందవచ్చునని చెప్పారు. తెనాలి ఇన్‌ఛార్జి మలేరియా అధికారిర వంగల పున్నారెడ్డి, తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ ప్రసంగించారు. అనంతరము ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పలువురు మలేరియా, ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పొన్నూరు : వెల్లలూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పొన్నూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ మామిళ్ళపల్లి సెక్టార్ ఆధ్వర్యంలో 'పాఠశాల సంసిద్ధత' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంపూర్ణ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని పాఠశాలకు సంసిద్ధతగా ఉన్న చిన్నారులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆటపాటలతో కూడిన విద్య, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై తల్లిదండ్రులు సమావేశంలో వివరించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూపర్‌వైజర్ సంపూర్ణ తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల సంసిద్ధత చిన్నారులకు సర్టిఫికెట్లు అందించారు. అంగన్వాడి కార్యకర్తలు శాంతకుమారి, వీరరాఘవమ్మ, ధనలక్ష్మిలతోపాటు వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-కొల్లిపర : మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల 9న నిర్వహించు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ యోజన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు రక్తహీనతను నివారించుటకు పోషకాహార విలువలు కలిగిన రాగిపిండి, ఆకుకూరలను దుగ్గిరాలకు చెందిన చుండూరు భాస్కరరావు వైద్యాధికారి డాక్టర్ చిక్కాల లక్ష్మీసుధ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రక్తహీనతను నివారిస్తే ఆరోగ్యమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఉచితంగా లేబోరేటరీ పరీక్షలు హిమోగ్లోబిన్, బ్లడ్ షుగర్, యూరిన్, అల్బుమిన్ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి తగు సలహాలు, సూచనలు తెలియజేశారు. సమాజ ఆరోగ్యఅధికారిణి దాసర స్వరూప రాణి, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, వంగర బుజ్జిబాబు, తుమ్మ నాగరాజు, హెల్త్ విజిటర్ దమ్ము ఆశీర్వాదమ్మ, భాగ్యలక్ష్మి, స్టాఫ్ నర్స్ అన్నపూర్ణ, హెల్త్ అసిస్టెంట్ గంగవరపు శ్రీనివాసరావు, రాచకొండ నాగ మల్లేశ్వరరావు, ఏఎన్ఎంలు కుసుమ, నాగ యామిని తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మ్యానిఫెస్టోని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మాకినేని పెదరత్తయ్య అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో పెదరత్తయ్య అధ్యక్షతన ప్రత్తిపాడు నియోజకవర్గ భవిష్యత్తుకు గ్యారంటీ చర్చా వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే లక్ష్యంతో భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో మినీ మేనిఫెస్టోని చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. వైసీపీ రాక్షస పాలనను గద్దెదించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కొల్లా వీరయ్య చౌదరి, జంపని హనుమంతరావు, నక్కల అగస్టీన్, గింజుపల్లి వెంకటేశ్వరరావు, కల్లూరి శ్రీనివాసరావు, నూకవరపు బాలాజీ, గింజుపల్లి శివరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర-మంగళగిరి : నగర పాలక సంస్థ పరిధిలోని గౌతమ్ బుద్ధ రోడ్ పక్కన ఉన్న ఎన్టీఆర్ ఎంఎస్ఎస్ విగ్రహాల వద్ద తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. శుక్రవారంతో సంవత్సరం పూర్తి చేసుకుని నిరంతరాయంగా కొనసాగుతోందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ స్ఫూర్తితో పెద్ద ప్రజలకు భోజనం అందించాలన్న సంకల్పంతో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుజిల్లా, గుంటూరు సిటీ కాపురస్తులు 1)పొట్టి సరోజ,W/o.పి.వి.సాంబశివరావు మరియు 2)శ్రీరాం నాగమణి, W/o. మల్లికార్జున రావుల నుండి వివరణ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింట్లు ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా ఆస్తిని తెలంగాణ రాష్ట్రము, ఉప్పల్(మం),మల్లాపూర్ గ్రామము, లక్ష్మినగర్ కాలనీ, అరుణోదయ ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.103, డోర్.నెం.5-1-84/7 కాపురస్తులు ఉన్నవ శివకోటేశ్వర రావు గారి భార్య, కుమారులు మరియు కుమార్తె అయిన ఉన్నవ విజయలక్ష్మీ, అమరేంద్ర కుమార్, వి.ఎ.కిషోర్ కుమార్ మరియు కిరణ్‌కుమారి గార్ల నుండి క్రయము పొందుటకు విక్రయ ఖరారు పడినారు.సదరు విక్రయమునకు సంబంధించి ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు యున్నయెడల ఈప్రకటన వెలువడిన 7(ఏడు)రోజులలోగా దిగువ తెల్పిన నా చిరునామాకు లిఖితపూర్వకముగా తమ అభ్యంతరములను తెలియపరచవలెను లేనియెడల షెడ్యూలు దాఖలా ఆస్తి నిష్పేచీ ఆస్తిగా భావించి నాక్లయింట్లు పై తెల్పిన వారి నుండి సక్రమమైన విక్రయ దస్తావేజును రిజిస్ట్రరు పొందగలరు. గడువు తేదీ పిమ్మట తెలియజేయు అభ్యంతరములు నాక్లయింట్లను బైండు చేయజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥ & సబ్.డి॥ యిలాకా గుంటూరు కొత్త మున్సిపల్ ఏరియాలో చేరి, తెనాలి వాటర్ ట్యాంకుల దగ్గర గల గుంటూరు గ్రామ డి.నెం.580రు, యు.6-41సెంట్లు, డి.నెం.581/ఏరు, యు.4-88సెంట్లు, డి.నెం.589/ఏరు, డి.నెం.589/బీరు,డి.నెం.590రు,యు.10-14సెంట్లు వెరశి ఏక ఖండంగా యున్న ఆస్తిలో యు.7-15సెంట్లు మింజుమలె వేయించిన ప్లాను దాఖలా విక్రయాస్తి నెం.41రు(నలుబదిఒకటి)ప్లాటుకు **హద్దులు: తూర్పు:**నెం.40రు ప్లాటు హద్దు, అ.64.6లు, **దక్షిణం:** అ.33లు వెడల్పుగల బజారు హద్దు, అ.36లు, **పడమర:** నెం.42రు ప్లాటు హద్దు,అ.64-6లు(నాగ భైరవ దశరధరామయ్యగారు), **ఉత్తరం:** నెం.46రు ప్లాటు హద్దు, అ.36లు(వీరమాచనేని వెంకటరత్నం గారు). ఈ హద్దుల మధ్యగల చ.గ.258లు లేక చ.మీ. 215-72ర్లు ఖాళీ నివేశనస్థలం మాత్రమే.

A. ప్రదీప్ కుమార్, అడ్వకేట్
డోర్.నెం.25-18-78/2బి. 2వ లైను పార్వతి పురం.
సంపత్‌నగర్ శివాలయం వెనుక, గుంటూరు- 522004.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

వైసీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర-వినుకొండ: బొల్లాపల్లి మండలం కనుమలచెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని మూడుతూముల తండా గ్రామంకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వడితే సోమలానాయక్ తదితరులు వైసీపీలో చేరారు. పట్టణ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారితో పాటు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలో మున్సిపల్ చైర్మన్ దస్తగిరి షకీలా 14వ వార్డు నగరోదయంలో భాగంగా సందర్శించి నాడు - నేడు కార్యక్రమాన్ని, అంగన్వాడి స్కూల్స్ శానిటేషన్ కరెంటులో వోల్టేజ్ సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు, రక్తహీనత గర్భిణీలను పర్యవేక్షించి తగు సూచనలు చేశారు. ఈ సదర్భంగా వార్డులో పంపిణీ చేస్తున్న ఉచ్చిత బియ్యం వాహనాన్ని తనిఖీ చేసి సక్రమంగా రేషన్ బియ్యం ఇస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ జయరాజు , 16వ వార్డు మురికిపుడి కౌన్సిలర్ సానల పుల్లయ్య, ఏ.ఈ.ఈ చంద్రశేఖర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, అంగన్వాడి సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ నారా ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-నాదెండ్ల : శ్రీ నారా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాదెండ్ల మండలంలోని అప్పాపురం గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తూ విద్య, వైద్య ఖర్చులు నిమిత్తం ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.5.60 లక్షల ఆర్థిక సహాయం అప్పాపురం మాజీ ఎంపీటీసీ పెంట్యాల శివశంకర్ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో అప్పాపురం గ్రామ టీడీపీ నాయకులు డి.మోహన్ రావు, దొప్పలపూడి వీరాంజనేయులు, కందుల సాంబయ్య, పెంట్యాల రామాంజనేయులు, గొట్టిపాటి రామారావు, దొప్పలపూడి అమర బాబు, కందుల సిద్ధయ్యా, కందుల జయరాం, చల్లగుండ్ల వెంకట్రావు, యామని సుబ్బారావు, పఠాన్ అల్లావుద్దీన్, షేక్ కరిముల్లా, షేక్ బాజి, యడ్ల చంద్రయ్య, యడ్ల నాసరయ్య, పఠాన్ జాన్, శ్రీ నారా ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పట్టణంలోని, 28వ వార్డులో గల రాగన్నపాలెంకు చెందిన పఠాన్ కరిముల్లా(టైసన్) ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారన్న విషయం తెలుసుకున్న ప్రత్తిపాటి తక్షణమే స్పందించి కరిముల్లాకు మెరుగైన వైద్య సహాయం కోసం 'ప్రత్తిపాటి ఫౌండేషన్' ద్వారా రూ.10 వేల ఆర్థిక సహాయం శుక్రవారం వార్డు నాయకుల చేత ఇప్పించారు. ఈ కార్యక్రమంలో 43 యూనిట్ ఇంచార్జ్ మద్దుమాల రవి, 29వ వార్డు ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా, మాజీ కౌన్సిలర్ నూతలపాటి రాంబాబు, వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ కాజా, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి పునుగుబాటి యాకోబు, టీఎన్‌టీయూసీ పట్టణ కార్యదర్శి చిత్రిక బాబు, బూత్ కన్వీనర్ షేక్ కాలేషా, పట్టణ మహిళా కార్యదర్శి శెట్టి కేదారేశ్వరి, ఎస్సీ సెల్ పట్టణ కార్యదర్శి తాడిమళ్ళ మాణిక్యం పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రంలో పనిచేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు పెదకూరపాడు ఎంపీటీసీ 3 కంచర్ల నిర్మల గోవిందరావు సుమారు 500 మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో వడగాల్పులకు కూలీలు ఇబ్బందులుపడుతున్నారని మంచినీళ్లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు, అశోక్, గుంటూరు బాబురావు ఉన్నారు.

మరియదాసుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-అమరావతి: ఎస్టీయూ అమరావతి శాఖ అధ్యక్షుడు దాసరి మరిదాసును పల్నాడు జిల్లా ఎస్టీయు శాఖా ఆధ్వర్యంలో నరసరావుపేటలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఎస్టీయూ రాష్ట్ర స్థాయి ఆవిర్భావ వేడుకలలో భాగంగా రాష్ట్ర నాయకులు జోసెఫ్ సుధీర్ బాబు మరియదాసును సత్కరించారు. అమరావతి మండలంలో ఎస్టీయు బలోపేతానికి, సంఘ సభ్యులు సహకారంతో మండల ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం జిల్లా నాయకత్వా దృష్టికి తీసికెళ్ళి పరిష్కారానికి కృషి ఫలితంగా జిల్లా శాఖ ఆయనను సన్మానించింది. ఈ సందర్భంగా పూల బొకేలు, మెమెంటోలు అందజేసి శాలువాతో సత్కరించారు. మండలంలోని పలువురు ఎస్టీయు సంఘం నాయకులు, సభ్యులు, అభిమానం ఆయనకు హృదయం పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

రేషన్ డీలర్లపై కేసులు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని ఇద్దరు రేషన్ డీలర్ల పై 6ఏ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ సీఐ టి.లక్ష్మారెడ్డి తెలిపారు. రేషన్ దుకాణదారులు, ఎండీయూ ఆపరేటర్లు కుమ్మక్కై పేదల బియ్యాన్ని అమ్ముకుంటున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో శుక్రవారం విజిలెన్స్ సీఐ ఆధ్వర్యంలో శావల్యాపురం, కనమర్లపూడి గ్రామాలలో రేషన్ దుకాణాలను, ఎండీయూ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శావల్యాపురంలోని రేషన్ దుకాణం నెంబర్ 2లో ఉండవలసిన స్టాకు కన్నా 19 బస్తాలు బియ్యం తక్కువగా ఉన్నట్లు, కనమర్లపూడి గ్రామంలోని రేషన్ దుకాణం నెంబర్ 3లో ఉండాల్సిన దానికంటే 20 బస్తాలు తక్కువగా ఉన్నట్లు గుర్తించామని విజిలెన్స్ సిఐ తెలిపారు. తనిఖీలలో సిఎస్ డిటి లక్ష్మణరావు, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుళ్లు పోలురాజు, రెహ్మాన్ పాల్గొన్నారు.

కరుణ కుమార్‌ను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : సమాజంలో వెనుకబడిన వర్గాలకు నిరంతరం సేవ చేస్తూ ప్రజల హృదయాలలో స్థిరత్వాన్ని పదిలపరచుకున్న వైసీపీ నాయకులు అమరావతి గ్రామానికి చెందిన నండూరి కరుణ కుమార్(బన్ను)ని స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు, పేదలకు, నిర్భాగ్యులకు, తాడిత, పీడిత, నిమ్నవర్గాల వారికి మానవ హక్కులు కల్పించటంలో, సమాజంలో గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తున్న బన్నును విశేషమైన కృషికి గుర్తింపుగా ప్రపంచ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ వారు ఇటీవల ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయటాన్ని అభినందించారు. వైసీపీ నాయకులు ఆలా లక్ష్మీనారాయణ, పి.రోశబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామోదయంలో సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - నకరికల్లు : జిల్లాలో వినూత్నంగా చేపట్టిన గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టర్ ఎల్.శివశంకర్ మండలంలోని గుండ్లపల్లి గ్రామం, డాక్టర్, మండలస్థాయి అధికారులతో కలిసి గ్రామంలో కలియతిరిగి పలు సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. తొలుత ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమ అమలుపై వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వైద్యులు స్పందిస్తున్నారా, సరైన మందులు అందిస్తున్నారా వంటి వివరాలు సేకరించారు. రక్తహీనత ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి వారి తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు చేశారు. స్టండెడ్ గ్రోత్, అండర్ వెయిట్ పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా పలు సూచనలు, సలహాలు అందజేశారు. అదే విధంగా పారిశుధ్యం పనులు లేబర్ మొబిలైజేషన్ వంటి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. వుయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచన, సలహాలు అందజేశారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేసి నాడు - నేడు పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి పాటశాలలు పున: ప్రారంభం నాటికి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించి సోమవారం నుండి పాఠశాలల పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేలా చూడాలని, జేవీకే కిట్లను సకాలంలో అందించాలని సూచించారు. మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండకుండా చెత్తను తొలగించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బంది నుండి ఎప్పుడు ఎప్పుడు ఏమేమి అందిస్తున్నది, ఎంత మంది గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషణ అందిస్తున్నారు తదితర వివరాలు సేకరించారు. అనంతరం గర్భిణీ స్త్రీలతో పది అంశాలపై చర్చించి తగు సూచనలు చేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బందితో కలిసి సహపంక్తి అల్పాహారం తీసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, మండల అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమాలకు మాతృక ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల సాధన కోసం ఆవిర్భవించిన సంఘం ఎస్టీయూ అని రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు తెలిపారు. ఎస్టీయూ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఎస్టీయూ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ జూన్ 9, 1947న ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థానంలో 76 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని, ఉద్యమాలు పోరాటాలే స్ఫూర్తిగా కొనసాగుతుందన్నారు. సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం ఉన్న రాష్ట్రోపాధ్యాయ సంఘం అని తెలిపారు. ఎస్టీయూ ఉపాధ్యాయ ఉద్యమాలకు మాతృక అని, ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక సంఘం అన్నారు. అనేక సౌకర్యాల కల్పన కోసం అనేక ఉద్యమాలు రూపొందించి ముందుండి ఎస్టీయూ నాయకులు నడిపించారని గుర్తుచేశారు. పాఠశాలల పరిరక్షణకై మన వూరూ. మనబడి వంటి కార్యక్రమాలు రూపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, నాదెండ్ల మండల అధ్యక్షులు ఎం.ప్రసన్న కుమార్, చిలకలూరిపేట మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ జమీర్ బాషా, సీపీఎస్ కన్వీనర్ ఎస్.కాలేషా, వెల్లటూరి శివరామ కృష్ణ, ఎనుబర్ల సామ్యూల్, వడ్లాన జయప్రకాష్, టి.రాజేష్ పాల్గొన్నారు.

పేదలకు అండగా వైసీపీ

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని గంగలకుంట గ్రామంలో నూతనంగా నిర్మించే చర్చికి స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రూ.13.93 లక్షల చెక్కును గ్రామ పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిపాలన నిర్వహిస్తున్నారని, పేద ప్రజల అవసరాలకు వైసీపీ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కుర్రి సాయి, మార్కొండ రెడ్డి, చింత ఆదినారాయణ, సబ్బసాని కోటిరెడ్డి, ఎర్ర అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ముండ్రువారిపాలెంలో గ్రామోదయం

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామీణ ప్రాంతాల్లో నెలకొనియున్న ప్రజా సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా గ్రామోదయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య అన్నారు. అన్ని శాఖల అధికారులతో కలసి ఎంపీడీఓ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో రక్తహీనత కలిగిన పిల్లల్ని పరిశీలించి వారికి పోషకాలున్న ఆహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్పంచ్ పాపసాని విజయలక్ష్మి, తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ సుగుణ, అంగన్వాడీ సూపర్‌వైజర్ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి ముండ్రు మనోహర్, వైసీపీ యువనాయకులు పాపసాని సురేష్ పాల్గొన్నారు.

కౌలు రైతు కార్డు కలిగి ఉండాలి

విశాలాంధ్ర-ఈపూరు : కౌలు రైతులు కౌలు రైతు కార్డు కలిగి ఉన్నట్లతే ప్రభుత్వం ద్వారా లభించే పథకాలు పొందవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.రామారావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు సచివాలయంలో కౌలుదారులకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.రామారావు హాజరై మాట్లాడుతూ రైతుల పొలాలు కౌలుకు సాగు చేస్తున్న రైతులు సాగుదారు గుర్తింపు పత్రాలు పొందాలని, ప్రభుత్వం అందించే సబ్సిడీలతోపాటు పరిహారం అందాలంటే కార్డులు తప్పనిసరన్నారు. లైసెన్స్ ఉన్న డీలర్ దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన రసీదును జాగ్రత్తగా పంట కాలం అయిపోయేంతవరకు తమ వద్ద దాచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి బి.అప్పారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.శేషుబాబు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కాసుల శేషయ్య శతజయంతి

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలో శుక్రవారం కామ్రేడ్ కాసుల శేషయ్య శతజయంతిని వారసులు, మనవళ్లు, సీపీఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న సీపీఐ జెండా వద్ద శతజయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాసుల చిత్రపటానికి కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు పుష్పాంజలి ఘటించారు. సాధిద్దాం సాదిద్దాం కాసుల శేషయ్య ఆశయాలను నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ పల్నాడు జిల్లా కౌన్సిల్ సభ్యులు, రెంటచింతల మండల కార్యదర్శి కేతావత్తు రంగనాయకులు, కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా, మాచర్ల పట్టణ కార్యదర్శి మిద్దేపోగు బాబురావులు మాట్లాడుతూ ఆనాడు ఒక షావుకారి కుటుంబం నుంచి వ్యాపారం చేసుకుని మంచి సుఖమైన జీవితం గడపాల్సిన శేషయ్య కమ్యూనిస్టు పార్టీకీ ఆకర్షితులయ్యారన్నారు. మందపాటి నాగిరెడ్డి గురజాల ఎమ్మెల్యేగా పనిచేసే రోజుల్లో ఎన్నో కష్టనష్టాలను, బడుగు, బలహీన పక్షాన, రైతాంగ సమస్యలపై పోరాటం చేసిన కాసుల శేషయ్య దుర్గి మండల కార్యదర్శిగా బాధ్యతలు తీసుకుని ఎన్నో నిర్ధంధకాండలు, బెదిరింపులు వచ్చిన ఆయన ఎదురుండి నిలబడి కమ్యూనిస్టు పార్టీ వైపున ఎన్నో పోరాటాలు సలిపిన శేషయ్య జీవితం ఎంతో గర్వకారణమన్నారు. కేక్‌ను శేషయ్య సతీమణి మహాలక్షమ్మ కట్ చేశారు. పులిహోర పంపిణీ చేశారు. అనంతరం ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్టిప్రోలు ఆంజనేయులు, అమరేశ్వరరావు, కాసుల లక్ష్మీనారాయణ, శేషయ్య, కాసుల గిరి, కాసుల సుబ్బారావు, కె.పూర్ణచంద్రరావు, కె.మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

వేసవి సెలవులు పొడిగించాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు వేసవి సెలవులను పొడిగించాలని డీబీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నల్లగార్లపాడు అంబేద్కర్ నగర్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే సుమారు 42 డిగ్రీల ఉష్ణోగ్రత ప్రతిరోజూ నమోదవుతుందని ఇంత తీవ్రమైన ఎండలకు ఆయా విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తే విద్యార్థినీ, విద్యార్థులు అనారోగ్యపాలై ఇబ్బందులను ఎదుర్కొవలసివస్తుందని తక్షణమే వేసవి సెలవులను పొడిగించాలని రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన

విశాలాంధ్ర-గురజాల : మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించడంపై ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అలసత్వం వహించడంపై మృతుడి బంధువులు, స్నేహితులు ఆసుపత్రి వద్ద ఆందోళన నిర్వహించారు. వివరాల ప్రకారం పట్టణానికి చెందిన రాజవరపు ఈశ్వర్(25) దాచేపల్లి మండలం నడికుడి రైల్వే బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాదంలో రాత్రి సుమారు 11 గంటల సమయంలో మృతి చెందాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే శుక్రవారం 11 గంటలకు మృతదేహాన్ని బంధువులకు అప్పగిస్తామని చెప్పిన వైద్యులు అలసత్వం వహించిడంపై బంధువులు ఆందోళనకు దిగారు.

డ్యూటీలో ఉన్న వైద్యులు తమను రూ.5 వేల అడిగారని అవి ఇవ్వనందుకే మృతదేహాన్ని అప్పగించకుండా కాలయాపన చేస్తున్నారని మృతుడి బంధువులు మండిపడ్డారు. మృతుడి బంధువులు, స్నేహితులు ఆందోళనతో వైద్యులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

డబ్బులు అడిగినట్లు తెలిస్తే సహించేది లేదు: డాక్టర్ లక్ష్మీ

ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం డ్యూటీలో ఉన్న వైద్యుడు మృతుడి బంధువులు వద్ద నుంచి రూ.5 వేలు అడిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఆసుపత్రి ఇంచార్జ్ వైద్యురాలు డాక్టర్ లక్ష్మీ స్పందించారు. ఆసుపత్రిలో ఓపీలు ఉండటం వలన పోస్టుమార్టం ఆలస్యం అయింది తప్ప డబ్బులు ఇవ్వమని మృతడి బంధువులను ఎవరూ డబ్బులు అడగలేదని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎవరైనా డబ్బులు అడిగినట్లు తనకి తెలిస్తే అటువంటి వారిపై డీసీహెచ్‌స్‌లో ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు బాధ్యతలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఈవోపీఆర్డిగా కె.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో శ్రీనివాసరావు అచ్చంపేటలో పనిచేసి బదిలీపై పెదకూరపాడు ఈవోపీఆర్‌డీగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పెదకూరపాడు మండలం ఈవోపీఆర్‌డీగా పనిచేసిన పూర్ణచంద్రరావు సాధారణ బదిలీపై చిలకలూరిపేట మండలం వెళ్లారని ఎంపీడీవో నరసింహారావు తెలిపారు.

గారపాడు ప్రధానోపాధ్యాయుడిగా నాగేశ్వరరావు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని గారపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా శివ నాగేశ్వరరావు విధులకు హాజరైనట్లు ఎంఈఓ ఏకుల ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు కంకణాల స్వర్ణకుమారి శివాజీ, మాజీ సర్పంచి గణేష్ మాధవరావు, విద్యా కమిటీ చైర్మన్ కొండమీద వెంకటేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

జగన్ పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఈ నెల 12న పెదకూరపాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలో ప్రచారం నిర్వహించేందుకు ప్రచార రథాలను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనపై ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ప్రజా సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజా మద్దతు తెలిపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి ముఖ్యమంత్రి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈ.సాంబిరెడ్డి, బెల్లంకొండ మీరయ్య, ఎస్‌కే గఫూర్ ఖాదర్, భవిడిశెట్టి హనుమంతరావు, కోట హరిబాబు, నారు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కోటయ్య, చిలకా చంద్రయ్య, నెల్లూరు చంద్రబాబు, సాయిరెడ్డి, షరీఫు తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది టీడీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సభ్యత సంస్కారం తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి వచ్చిన ఆచారమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమావేశం సత్తెనపల్లిలో నిర్వహించారు. సభకు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, విశిష్ట అతిథిగా పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు(అబ్బూరు మల్లి), నాగోతు శౌరయ్య, కనుమూరు బాజీ చౌదరి, వందనా దేవి, పూజల వెంకట కోటయ్య, కొమిరిశెట్టి సాంబశివరావు, ఎల్.రవి, ముక్కపాటి రామచంద్రయ్య, గోగినేని కోటేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, మార్కెట్ రాజ్, శ్రీనివాసరావు, సుబ్బారావు, అంజి, ఆళ్ల సాంబయ్య, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సవాళ్ళను అధిగమించాలి: మాజీ ఉప రాష్ట్రపతి

విశాలాంధ్రబ్యూరో-గుంటూరు : దేశ భవిష్యత్ విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ ముందున్న సవాళ్ళను అధిగమించాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. గుంటూరు చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన కళాశాల 8వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా, గౌరవ అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ హాజరయ్యారు. కళాశాల ఆవరణకు చేరుకున్న వెంకయ్య నాయుడుకు అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకుర పరిశ్రమల స్థాపనలో ప్రపంచంలోనే భారతదేశం 3వ స్థానంలో నిలవడం ఆనందదాయకమని, ప్రథమ స్థానానికి చేరే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ప్రపంచం వేగంగా ముందుకు దూసుకుపోతున్న తరుణంలో భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటే విధంగా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థులు మాతృ భాషను ప్రేమించాలని, భారతదేశంలో నూతనంగా 14 కళాశాలల్లో మాతృభాషలో విద్యా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులను ఇష్టంగా కష్టపడాలని అప్పుడే విజయాలు సులభతరమౌతాయన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక రంగంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన ఆవిష్కరణలు చేయాలని, వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. కళాశాలలో 2019-23 సంవత్సరాలో 35వ బ్యాచ్‌కు చెందిన 1177 మంది విద్యార్థులలో డిగ్రీ పూర్తి చేసుకున్న 991 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను, సివిల్, మెకానికల్, కెమికల్, కంప్యూటర్ సైన్స్ బిజినెస్ సిస్టమ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలక మండలి సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, కళాశాల ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డాక్టర్ జగదీశ్ కుమార్ మద్దినేని, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో వీరభద్రాచారీ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-నూజెండ్ల: మండల ఎంపిడిఓగా టి.వీరభద్రాచారీ శుక్రవారం ఉద్యోగ భాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం యంపిడిఓగా విధులు నిర్వర్తిస్తూ, జిల్లా పరిషత్ ఉన్నత అధికారులు చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా నూజండ్ల మండల ఎంపిడిఓగా బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇంచార్జి యంపిడిఓగా పనిచేస్తున్న షేక్ జిలాని భాష ఈఓపిఆర్డిగా బొల్లాపల్లి మండలానికి బదిలి అయ్యారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో మాట్లాడుతూ, తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధిపరచి, అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. ఆయనను ఏపీవో కట్టా నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని మూడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ముగ్గురు ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించారు. జి రామమోహన్ రెడ్డి (తుమృకోట జడ్పీ) వీరు అమరావతి మండలం మునుగోడు జడ్పీ నుండి పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. రె రాజ్యలక్ష్మి (పాలువాయి జడ్పీ) వీరు తాడేపల్లి నుండి పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. ఎ. వెంకట నాగ వీరయ్య (రెంటాల జడ్పీ) వీరు నర్సరావుపేట మండలం జొన్నలగడ్డ జడ్పీ నుండి పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు పాలువాయి. జడ్పీ ప్రధానోపాధ్యాయులు పనిచేసిన కె.నాగేంద్రమ్మ ముప్పాళ్ల మండలానికి బదలీయ్యారు. మిగిలిన రెండు జడ్పీలలో తాత్కాలిక ప్రధానాధ్యాయులుగా శౌరెడ్డి, సుబ్బరావమ్మ పనిచేశారు.

రెంటచింతలలో నగరోదయం

విశాలాంధ్ర-రెంటచింతల: మేజరు పంచాయతీ రెంటచింతలలో శుక్రవారం మండలస్థాయి అధికారులు నగరోదయం కార్యక్రమాన్ని చేపట్టారు. పలు అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్యకేంద్రాలను, చెత్త నుండి సంపదను సేకరించే కేంద్రాన్ని ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు. పుర వీధులలో పర్యటించారు. స్థానికుల సమస్యలు ఆడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఎంపీడీఓ యార్ల మహాలక్ష్మి, సర్పంచి పూజల పుష్పావతి, కార్యదర్శి కోటేశ్వరరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలో రైలుపేటలో నివాసం ఉంటున్న రజియాకు సంవత్సరన్నర క్రితం న్యాయవాది ఖాసింతో పెద్దల సమక్షంలో ఘనంగా వివాహమైంది. అయితే ఖాసింకు గతంలో వివాహం జరిగి విడాకులు తీసుకున్నారు. కాగా వీరి సంసారం సజావుగా సాగింది. గత ఐదు నెలలుగా రజియాను భర్త, అత్త, మామలు హింసించటం మొదలెట్టారు. గర్భం దాల్చిన రజియాకు ట్యాబ్లెట్లు ఇచ్చి అబార్షన్ చేశారు. కట్న కానుకలు తీసుకుని రా లేకుంటే చచ్చి పో అంటూ పుట్టింటి పంపించేశారు. కోట్ల రూపాయల ఆస్తి ఉన్న మేనమామ కూతురుని మూడవ పెళ్లి చేసుకోవటానికి విడాకులు కావాలంటున్నారని రజియా కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుకున్న వాడు మోసం చేసాడని అతను న్యాయవాది కావడంతో తనకు న్యాయం జరిగేలా లేదని చావే పరిష్కారమని నిర్ణయించుకుని ఎలుకల మందు, చీమలమందును కూల్ డ్రింక్‌లో కలుపుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇటువంటి పరిస్థితి మరోక మహిళకు రాకుండా తన భర్త, అతని తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సిఐ సాంబశివరావుకు రజియా మొరపెట్టుకుంది.

ట్యాంక్ నిర్మాణం

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామంలో వాటర్ ఎయిడ్ ఇండియా వారు వాటర్ ట్యాంకు, ట్యాప్ స్టాండ్, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికే ఇంకుడు గుంతలు, ట్యాప్ స్టాండ్ నిర్మాణం పూర్తయిందని దీనికి సంబంధించిన టూల్ కిట్ గ్రామస్తులకు అందించినట్లు ఐఎస్ గురుప్రసాద్, సీఎఫ్ లక్ష్మణరావు తెలిపారు. బుధవారం కల్లా అన్ని నిర్మాణాలు పూర్తి చేసి గ్రామస్తులకు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పాండు నాయక్, నాయక్, రత్న నాయక్, సూక్యా నాయక్‌లు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం అందజేత

విశాలాంధ్ర-సత్తెనపల్లి : గవర్నమెంట్ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో సాయిబాబా సేవా సమాజం సహకారంతో 200 మంది గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేశారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా శుక్రవారం గర్భిణీ స్త్రీలు అన్ని యూపీహెచ్‌ఎస్సీలకు పరీక్షలు చేయించుకోవడానికి వస్తారు. కావున ఆ గర్భిణీ స్త్రీలు అందరికీ అన్నదానం ఏర్పాటు చేయాల్సిందిగా హెల్త్ విజిటర్ ప్రేమ కుమారి కోరగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామకృష్ణ సాయి బాబా సేవ సమాజం వారిని అడగగా వారు వెంటనే స్పందించి ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేస్తామని తెలియజేశారు. సాయిబాబా సేవా సమాజం అధ్యక్షులు చల్లా రత్తయ్య మాట్లాడుతూ మేము ప్రతి గురువారం సాయిబాబా గుడిలో అన్నదానం చేస్తామని, అదేవిధంగా కొత్త రామకృష్ణ అడగటం వల్ల గర్భిణీ స్త్రీలకు ప్రతినెలా అన్నదానం చేయడానికి మేము ముందుకు వచ్చామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ తనూజ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, హెల్త్ విజిటర్ ప్రేమ కుమారి, సాయిబాబా సేవా సమాజం వైస్ చైర్మన్ కోనాగు చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ గడ్డం శివశంకర్, సభ్యులు కొత్త సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ జ్యోతి కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ: శాంతి ఆశ్రమ ట్రస్ట్ వినుకొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అఖండ జ్యోతి ప్రదాత పూజ శ్రీ హిమాలయ గురూజీ మాట్లాడుతూ హరిహర పర్వతము పైన, వినుకొండ కొండపైన వెలసియున్న శ్రీ గంగా పార్వతి మాత సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, తొలి ఏకాదశి పండగ పర్వదినాన, ద్వితీయ అఖండ జ్యోతి ప్రజ్వలన ఈనెల 29న సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ జ్యోతి మనలోని చెడును, కోపాన్ని, శత్రుత్వాన్ని, అహంకారమును, అజ్ఞానమును తొలగిస్తుందని అన్నారు. అలాంటి జ్యోతికి నమస్కారం చేయటం మన అందరి బాధ్యత అన్నారు. అనంతరం అఖండ జ్యోతి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తాతా రమేష్, పెండ్యాల మోహన్ రావు, రామడుగు కోటేశ్వరరావు, సత్యం, సుధాకర్, పెండ్యాల కాశి, మేరువ నాగ మునిరెడ్డి, పెండ్యాల సురేష్, వి బ్రహ్మం, అశోక్ రెడ్డి ,దామోదర్ రావు, కే కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ చిరుత సంచారం

విశాలాంధ్ర-గురజాల : పట్టణంలోని జియో టవర్ వద్ద మరోసారి చిరుత పాద ముద్రలను అటవీ శాఖ అధికారులు శుక్రవారం సాయంత్రం గుర్తించారు. మొదట నాలుగు రోజుల క్రితం చిరుత పాద ముద్రలు గుర్తించిన అధికారులు, చిరుత కదలికలు గుర్తించేందుకు ఆరు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు.

వివాహ వేడుకల్లో కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి, జెపంగులూరు మండలాల్లో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలకు శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య హాజరయ్యారు. మండలంలోని గోవాడ గ్రామంలో పుట్టావారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు సిద్ధార్థ,సాయిమౌనికలను ఆశీర్వదించారు. జె.పంగులూరులో రావూరి శ్రీనివాసరావు కుమార్తె వివాహానికి హాజరై వధువు శివశ్రీని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

రేణుకాంబ అమ్మవారి వార్షికోత్సవం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని చింతపల్లి పాడు గ్రామంలో జంపని వంశస్థుల కులదేవత శ్రీశ్రీశ్రీ రేణుకాంబ అమ్మ వారి వార్షికోత్సవం వేడుకలు అర్చకులు నారాయణ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారికి పుణ్యాహ మండప ఆరాధనలు విశేష పూజలు వార్షిక మహా శాంతి హెూమం పూర్ణాహుతి పూజలు నిర్వహించారు. జంపని వంశస్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ గాజులు పూస మాంగల్యం, సుగంధ ద్రవ్యాలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జంపని శ్రీనివాసరావు, అంకమ్మ, కృష్ణమూర్తి, సారథి, పెద్దబ్బాయి శివ నాగేశ్వరరావు, వాసులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షణ నిర్వహించారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొత్తమల్లాయపాలెం గ్రామానికి చెందిన కొండూరి గోపయ్య, సుందరమ్మ దంపతుల కుమార్తే, అదే గ్రామానికి చెందిన జూపల్లి ఏడుకొండలు, పద్మావతి దంపతుల కుమారుడు వివాహ మహెూత్సవానికి అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధూవరులు నాగదీక్ష తిరుపతిరావులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈయన వెంట వేల్పుల దానయ్య, గంగాధర్ తదితరులున్నారు.

డిప్యూటీ తహశీల్దార్‌కు సత్కారం

విశాలాంధ్ర - వేమూరు : సాధారణ బదిలీలో భాగంగా బదిలీపై వెళుతున్న డిప్యూటీ తహశీల్దార్ రాజా రమేష్ మోహన్ రావును కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ వేమూరు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేసిన రాజా రమేష్ ప్రజలకు మంచి సేవలందించడంతోపాటు కార్యాలయ సిబ్బంది కి కూడా తన సహాయ సహకారాలు అందించే వారన్నారు. వెళ్లిన చోటు కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఘనంగా సత్కరించారు. మండల సర్వే గోపి, ఆర్ ఐ శ్రీజ,విఆర్ఓ అసోసియేషన్ నాయకులు జితేంద్ర, భరద్వాజ రాఘవరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా కమిటీ సమావేశం

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని రామన్న పేట-2 రైతుభరోసా కేంద్రంలో మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. మండల వ్యవసా యధికారి మాట్లాడుతూ ఐ.కాశీ విశ్వనాథ్ ఫర్టిలైజర్స్ పెస్టి సీడ్స్ కొరకు ప్రిపొజిషన్ చేసుకోవచ్చని చర్చించారు. ఏ.పీ.సీ. ఎన్.ఎఫ్.కి సంబంధించిన పి.ఎం.డి.ఎస్. కిట్స్ పంపిణీ చేసి వాటి ఆవశ్యకత వివరించారు. గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు సమావేశంలో చర్చించి మండల స్థాయిలో చర్చించిన వివిధ అంశాలను జిల్లా స్థాయి కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఏ.పి.ఓ. సుధారాణి,మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, ఏ.పీ.సీ.ఎన్.ఎఫ్. సిబ్బంది,వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని అనమనమూరు గ్రామంలోని ఎస్సీకాలనీలో పేకాట ఆడుతున్న 6గురు పేకా టరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై జివి చౌదరి తెలిపారు. వీరివద్ద నుంచి రూ. 5170 స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలిపారు.

ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - చీరాల : నిత్యం రద్దీగా ఉండే చీరాల పట్టణంలోని రోడ్లపై ఆటో కార్మికులు బాధ్యతను గుర్తెరిగి వ్యవహరించాలని, ట్రాఫిక్ ఎక్కువగా వుండే ప్రాంతాలలో ఎక్కువసేపు ఆటోలు నిలుపకుండా ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని చీరాల ఒకటవ పట్టణ సిఐ మల్లిఖార్జునరావు అన్నారు. శుక్రవారం స్థానిక గడియారం స్తంభం కూడలి వద్ద ఆటో కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించారదని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆటో డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కిస్తే అనుకోని ఘటనలు ఏవైనా జరిగితే మీతో పాటు మీ తోటి ప్రయాణికుల కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాలని,దీనిని దృష్టిలో ఉంచుకొని ఆటో డ్రైవర్లు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జి సాల్మన్ రాజు, వెంకటేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

33వ రోజుకు వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - మార్టూరు : శాఖ గ్రంథాలయం మార్టూరు నందు వేసవి విజ్ఞాన శిబిరం శిక్షణ తరగతులు శుక్రవారం 33వ రోజుకు చేరాయి.ఈ కార్యక్రమం నందు 12 మంది విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని కథలు చదివించటం, కథలు చెప్పించడం జరిగింది. పాటలు, క్యారంబోర్డ్, రింగ్ ఆటలు, సెస్, లుడో, యోగ పోటీలను గ్రంథాలయ పాలకులు పీజే రామారావు నిర్వహించారు.

పక్కా గృహాల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : జగనన్న కాలనీలలోని పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులు తమ గృహాలను వేగంగా నిర్మించుకునేలా అధికారులు రుణాలిప్పించాలని తెలిపారు. అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ఇందుకోసం అధికారులు సమగ్ర ప్రణాళికలు రూపొదించుకోవాలని ఆయన సూచించారు. వేమూరు, భట్టిప్రోలు, అమర్తలూరు, చిన్నగంజాం, చీరాల ప్రాంతాలలో గృహనిర్మాణాల పురోగతి మరింత పెరగాలన్నారు. పునాది దశలో ఉన్న గృహాలు రూఫ్ దశకు, రూఫ్ లోనివి స్లాబ్ దశకు, స్లాబ్లోనివి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద గుర్తించిన 176 పనులు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. ప్రజాప్రయోజనాలకోసం ఎంపిక చేసిన పనులు త్వరగా పూర్తి చేయాన్నారు. ఈనెల 12వ తేదిన ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించనున్న నేపథ్యంలో నాడు-నేడు అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా తనిఖీలు చేయాలన్నారు. అలాగే ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలను ఉండాలన్నారు. జగనన్న విద్యాకానుక పథకం సామగ్రిని పరిశీలించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో సంపూర్ణ పోషణ పథకం అమలుతీరును పరిశీలించాలన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వే ప్రక్రియ సమగ్రంగా చేపట్టాలన్నారు. వై.ఎస్.ఆర్ బీమా లబ్ధిదారుల నమోదు ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్. శ్రీధర్, గుంటూరు జె.పి సి.ఇ.ఓ జె.మోహన్ రావు, ప్రకాశం జెడ్.పి సి.ఇ.ఓ బి.జాలిరెడ్డి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం.. అభివృద్ధే ఆశయంగా జగన్ పాలన: ఎంపీ

విశాలాంధ్ర - రేపల్లె : సంక్షేమం అభివృద్ధి ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతోందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ రావు పేర్కొన్నారు. పట్టణంలోని 13వ వార్డులో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి జగన్ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఉద్యోగులకు వైసీపీ పాలనలోనే అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీల ముసుగులో ఉన్న కొందరు ఉద్యోగ సంఘాల నాయకులుగా చెప్పుకుంటూ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఉద్యోగులకు ఇవ్వని సౌకర్యాలు జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో 10 వేల మంది ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించారని, ఉద్యోగుల సూచనల మేరకు పి ఆర్‌సి, డిఏ, ఇతర అలవెన్సులు పెంచారని చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగుల కొరకు అతి త్వరలో 10 వేల ప్రభుత్వ కొలువులకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిపక్ష పార్టీలు కొందరు పెయిడ్ ఆర్టిస్టులను ఉద్యోగస్తులుగా టీవీ చానల్ డిబేట్‌లలో కూర్చో బెట్టి, ఉద్యోగులను జగన్మోహన్ రెడ్డి మోసం చేసారని మాట్లాడించటం ప్రతిపక్షాల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ప్రతిపక్ష నేత చంద్ర బాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేశారని ఆరోపించారు. దివాళా తీసే దశలో ఉన్న విద్యుత్ రంగాన్ని ముఖ్యమంత్రి జగన్ సాహసోపేత నిర్ణయాలు తీసుకుని ప్రక్షాళన చేశారని వివరించారు. ఇటీవల మత్యకార భరోసా పంపిణీ సందర్భంగా నిజాంపట్నం వచ్చిన జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గంలో రోడ్లు మరియు తాగునీరు అందించేందుకు సుమారు రూ. 100 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధా కృష్ణ మూర్తి, యువనాయకులు మోపిదేవి రాజీవ్, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ, వైస్ చైర్మన్లు టీవికె గుప్తా, ప్రశాంత్, నాయకులు బేతపూడి కోటేశ్వరరావు, అల్లంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని 34 వార్డులలో మున్సిపల్ శాఖ సేవలకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్‌ను మున్సిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 19వ సచివాలయ పరిధిలోని పలు ప్రాంతాలను కమిషనర్ సిబ్బందితో కలిసి పరిశీలించి, ప్రజాభిప్రాయ సేకరణను తీసుకొని పురపాలక సేవలు ఏ విధంగా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రాంతంలో తాగు నీటి సమస్యపై ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా, చెరువులో నీటి శాతం తగ్గడం వలన రోజు మార్చి రోజు నీరు అందిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారి రెండు వైపులా డ్రైనేజీ పనులు వేగంగా జరుగుతున్నందు వలన కొన్ని ప్రాంతాలలో విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో తాగు నీటి ఎద్దడి పెరిగిందని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆగస్టు చివరికల్లా రోడ్లు పనులు కూడా పూర్తి చేయాల్సిందిగా ఉన్నతాధికారులను కోరినట్లు కమిషనర్ తెలిపారు. అలాగే 10వ తేదీ నుండి 30వ తేదీ వరకు 20 రోజులు పాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం 10 గంటలకు శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా ప్రారంభిస్తారని భాను ప్రతాప్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ కే.శ్రీనివాసరావు, ఆర్వో సుబ్బారావు, ఆర్ఐ ఇమామ్, మున్సిపల్ ఏఈ, శానిటేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గృహాలు వెంటనే నిర్మించుకోవాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జగనన్న కాలనీలలోని గృహాలను వెంటనే నిర్మించుకోవాలి అని నియోజక వర్గ ప్రత్యేక అధికారి అబ్దుల్ సత్తార్ అన్నారు. చీరాల మండలంలో పేదలందరికీ ఇళ్లు పథకంలో మంజూరైన 1014 మంది లబ్ధి దారుల్లో ఇప్పటికే 468 మంది ఇళ్ళ నిర్మాణం మొదలు పెట్టారు. మిగిలిన 546 మంది లబ్ధి దారులు ఇండ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నది అని అన్నారు. ఇండ్ల నిర్మాణంనకు ఆర్థికంగా ఇబ్బంది అయితే డ్వాక్రా రుణాల ద్వారా అవసరమైన సహాయం అందిస్తామని అన్నారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. పలు లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది అని అన్నారు. లబ్ధిదారులు గృహ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకుని తమ స్వంత ఇంటి కలను నిజం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీపీవోకు ఎంపీటీసీ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం ఎంపిడిఓ బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లా పంచాయితీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దాసరి రాంబాబును నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించి ఉన్నత పదవులు అదిరోహించాలని ఆయన కోరారు.

సన్సద్ ఆదర్శగ్రామ యోజన పథకంలో గ్రామాలు అభివృద్ధి చేయాలి

- కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : సన్సద్ ఆదర్శగ్రామ యోజన కింద ఎంపిక చేసిన గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కలెక్టరు పి.రంజిత్ బాషా చెప్పారు. సన్సద్ ఆదర్శ గ్రామ యోజనపై జిల్లాస్థాయి కమిటి తొలిసమావేశం శుక్రవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు సమగ్ర ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేయాలని తెలిపారు. 2016లో పార్లమెంట్‌లో రూపొందించిన చట్టం మేరకు పార్లమెంట్ సభ్యులు ప్రతిఏటా ఒక గ్రామాన్ని దత్తత తీసుకుంటారన్నారు. దత్తత తీసుకున్న ఆ గ్రామాన్ని మూడేళ్లలో అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాల్సి ఉందన్నారు. ఆగ్రామాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. దీనికి ఎం.పి ల్యాడ్స్ నిధులు కేటాయించవచ్చన్నారు. ఆగ్రామాలలో 35 అంశాలలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగాం సురేష్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ ఉన్నందున గడిచిన మూడేళ్లలో 6 గ్రామాలను ఎంపిక చేసినట్లు వివరించారు. నిజాంపట్నం మండలం కొత్తపాలెం, కూచిపూడి, వేమూరు మండలం జంపాని, చెరుకుపల్లిలోని పొన్నపల్లి, రేపల్లెలోని మూలగుంట, సంతమాగులూరులోని ఏల్చూరు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావడం, సమానత్వం, సామాజిక న్యాయం అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, లింగభేదం లేని సమాజ స్థాపన, వ్యక్తిగత అభివృద్ధి మానవవనరులు, సామాజిక, ఆర్థిక అభివృద్ధి, పారిశుద్ధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షించడం, నూరు శాతం జనన, మరణాల నమోదు జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఆ గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామాల వారీగా జరుగుతున్న పనులను ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో గుంటూరు జెడ్.పి సి.ఇ.ఓ జె.మోహన్ రావు, ప్రకాశం జెడ్.పి సి.ఇ.ఓ బి.జాలి రెడ్డి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బడులు ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలి

విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే నాడు-నేడు కింద పాఠశాలలన్నింటిలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలోని జడ్పీ

ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.42 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలో ఆయన కలియతిరిగారు. ప్రతి తరగతి గదిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులపై ఆరా తీశారు. తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలోనే పనులు కొనసాగాలన్నారు. పాఠశాల ప్రారంభానికి ముందుగానే భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రాథమికంగా మరుగుదొడ్లు, విద్యుత్, మంచినీటి సదుపాయం కల్పించాలని ఆయన సూచించారు. డిజిటల్ తరగతి గది పనులలో పురోగతి ఉండాలని చెప్పారు. అన్ని పాఠశాలలకు ఏర్పాటు చేస్తున్న ల్యాబ్‌లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న విద్యాకానుక కిట్ లో విద్యార్థులకు పంపిణీ చేయనున్న వస్తువులను ఆయన నిశితంగా పరిశీలించారు. పాఠశాలకు వచ్చిన రాతపుస్తకాలు, పాఠ్య పుస్తకాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్దేశించిన 10 అంశాలలో రూ.15.32 లక్షల విలువైన పనులు జరిగాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆయన వెంట బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, డీఈవో పీవీ రామారావు, తహసిల్దార్ సుధారాణి, ఎంపీడీవో రాధాకృష్ణ, పలువురు అధికారులు ఉన్నారు.

కౌలు రైతులకు భూయాజమానులు సహకరించాలి

విశాలాంధ్ర - కొరిశపాడు : కౌలు రైతులకు భూయజ మానులు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని శుక్రవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సంస్థ ఆద్వర్యంలో పంట సాగుదారు రైతులకు సంబంధించి విధి విధానాలను గ్రామస్థాయిలో ఎస్సీ ఎస్టీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్గించారు. అనంతరం పంట సాగుదారుల హక్కు చట్టంపై కరపత్రాలను ఆవిష్కరించిచారు. ఏవో మాట్లాడుతూ కౌలు రైతులకు సాగు చేస్తున్న భూములకు యజమానికి మధ్య ఖచ్చితమైన అవగాహన కల్పించాలని రైతు భరోసా కేంద్రములో సాగు చేస్తున్న భూమి వివరాలు తెలియజేసి పంట సాగుదారు ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెలలో ఖరీఫ్ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి లాభాలను పొందే విధంగా అవగాహన కల్పిస్తామని ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణను ఉపయోగించుకుని పద్ధతిని అలవర్చుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ పులిపాటి వీరయ్య మాట్లాడుతూ గతంలో కౌలు రైతులకు దేవాదాయ భూమి సాగు చేసుకునే రైతులకు అనేక సమస్యలు ఎదురవు తున్నాయని ప్రభుత్వపరంగా అందించే రాయితీలను దక్కేలాగ పంట సాగుదారు విధానంపై అవగాహన కల్పిస్తున్నా మన్నారు. మండలంలోని 15 గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు దగ్గర కౌలు రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. వాతావరణ ఒడిదుడుకులతో వచ్చే నష్టాన్ని ప్రభుత్వ రాయితీతో కొంత మేరకు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సమాఖ్య మండల అధ్యక్షులు దార్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

వైసీపీ యువనేత అండతోనే దళితులపై దాడులు

- ఎమ్మార్పీఎస్ నాయకుడు నాగరాజు

విశాలాంధ్ర - బాపట్ల : పర్చూరు నియోజకవర్గంలోని యద్దనపూడి మండలానికి చెందిన అధికార పార్టీ వైసీపీ యువతనేత అండతోనే అదే గ్రామానికి చెందిన దళితులపై దాడులు జరిగాయని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ముప్పంగి నాగరాజు తెలిపారు. ఇరువర్గాల మధ్య జరిగిన దాడిలో దళితులపై కేసు కట్టి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపిచారే గానీ దళితుల మీద అగ్రవర్గాలు చేసిన వ్యక్తులపై పిర్యాదు చేసిన నేటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. బాధితులు శుక్రవారం బాపట్ల డిఎస్పి వెంకటేశ్వర్లును కలిశారు. బాధితురాలు ముప్పంగి సునంద మాట్లాడుతూ గత నెల 10వ తేదీ రాత్రి 10 గంటలకు నా భర్త ముప్పంగి వీరయ్య, నా బావ అరుణ్‌లను కులం పేరుతో దూషిస్తూ విచక్షణారహితంగా కర్రలతో భౌతిక దాడికి దిగారన్నారు. దాడికి పాల్పడిన అగ్రకులస్తులు గోరంట్ల సాంబశివరావు, మీసుగ అంకినీడు, నూల వినయ్ కుమార్, యామని సాంబశివరావు, ఉప్పలపాటి అనిల్, ధూళిపాళ్ల వేణు, రావూరి వేణు పలువురిపై మరుసటిరోజే యద్దనపూడి పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. మా ఫిర్యాదును ఏమాత్రం పట్టించుకోకుండా గాయాలపాలైన నా భర్త, బావపై కేసు నమోదు చేసి జైలుకు పంపించారన్నారు. తమపై దాడికి పాల్పడిన వారిపై మాత్రం నేటికీ ఎలాంటి చర్యలు లేకపోవడం శోచనీయమన్నారు. నెల రోజులుగా తాము తీవ్ర భయ భ్రాంతులతో బ్రతుకుతున్నామని కేసు వాపసు తీసుకుంటారా మీ అంతు చూడ మంటారా అంటూ నిందితులు బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్పీని కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముప్పంగి నాగరాజు మాదిగ, బుడంగుంట్ల లక్ష్మి నరసయ్య మాదిగ, దుడ్డు విజయసుందర్, భాస్కర్, వైసీపీ నాయకులు గొర్రె సురేష్, బిల్లా రంగా, సవరపు వందనం,పులగం చందు ఉన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-అద్దంకి : భూసార పరీక్షల ద్వారా పంట దిగుబడులు అధికంగా పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ రైతులకు సూచించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో శుక్రవారం భూసార పరీక్షలు, పచ్చిరొట్ట పైర్ల సాగుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి వెంకటకృష్ణ మాట్లాడుతూ మనిషికి అనారోగ్యం వచ్చినప్పుడు వైద్య పరీక్షలు చేయించుకున్నట్లే భూసార పరీక్షలు ఎంతో అవసరం అన్నారు. ఒక్క రూపాయి ఫీజు లేకుండా దరఖాస్తు పెట్టుకున్న ప్రతి రైతుకు పొలంలో భూసార పరీక్షలు నిర్వహిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వైఎస్ఆర్ యంత్ర సేవ పథకం

విశాలాంధ్ర - రేపల్లె : వైఎస్ఆర్ యంత్ర సేవ పథకం అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ బాబు తెలిపారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యంత్ర సేవ పథకం ద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లను అద్దెకు ఇస్తారని, రైతు భరోసా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ సలహా మండలి సూచనల మేరకు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు పలు సూచలు చేసినట్లు తెలిపారు. వ్యక్తిగతంగా పనిముట్లను అందించాలని కోరారని తెలిపారు. వీటిలో టార్పాలిన్ పట్టాలు, విద్యుత్ మోటార్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటా వేటర్లు, కల్టి వేటర్లు ఉన్నట్లు తెలిపారు. ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు గ్రామాలలో కూడా ఏర్పాటు చెయ్యాలని కోరినట్లు చెప్పారు. రైతుల సూచనలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు.

ఆన్‌లైన్ ద్వారానే భవన నిర్మాణ అనుమతులు

విశాలాంధ్ర -చీరాల రూరల్ : ఒంగోలు అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చీరాల నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు నూతన ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించు భవనాలకు అనుమతులను ఇక పై ఆన్ లైన్ ద్వారా ఒంగోలు అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీకి పంపాలని ఎంపీడీఓ నేతాజీ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారానే అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. భవన నిర్మాణ ప్లాన్‌లు తయారు చేయు వారు కూడా ఒంగోలు అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ నుండి లైసెన్స్ పొందాలన్నారు. ఈఓపీఆర్‌ఆర్‌డి పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, పాల్గొన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

విశాలాంధ్ర - మార్టూరు : పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీతో కూడిన పథకాలు ప్రవేశపెట్టిందని పారిశ్రామికవేత్తలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు, బాపట్ల జిల్లా బ్యాంకర్స్ అధికారులు తెలిపారు. మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ భవనం నందు శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో బ్యాంక్ అధికారులు మాట్లాడారు. పారిశ్రామిక కేంద్ర అధికారులు సాంబయ్య ఉమాశంకర్, శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం వైపు నుండి అందిస్తున్న రాయితీల గురించి వివరించారు. సెడిబి బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు రుణ సౌకర్యం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఇంటూరి ఆంజనేయులు ఇతర సభ్యులు గ్రానెట్ యజమానులు పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - వేమూరు : గ్రామంలో వేసవి దాహార్తిని తీర్చేందుకు గ్రామపంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ యల్లమాటి మోహన్, గ్రామ సర్పంచ్ సజ్జ లక్ష్మీ తిరుపతమ్మ శ్రీనివాస్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మోహన్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా ఒకరోజు మజ్జిగను కూడా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అయితే గ్రామానికి చెందిన అమిరినేని శ్రావణి అనే విద్యార్థిని ప్రభుత్వం తనకు అందించిన ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా విద్యాభ్యాసం పూర్తి చేసింది, అందుకు కృతజ్ఞతగా తాను కూడా ఏదో రకంగా ప్రజలకు ఉపయోగపడాలని ఉద్దేశంతో గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీకి తన సహకారాన్ని అందించింది అదేవిధంగా గ్రామానికి చెందిన కొలుపాకుల శివశంకర్ కూడా ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సాయపడినట్లు పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు తెలియజేశారు.కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాశక్తి మహిళలకు వరం

- పార్లమెంట్ నాయకురాలు పల్లం సరోజిని

విశాలాంధ్ర - బాపట్ల : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మెనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకం ప్రకటించటం మహిళలకు వరం అని టీడీపీ పార్లమెంట్ మహిళా నాయకురాలు పల్లం సరోజని తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం మహాశక్తి పథకం ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ మహిళా ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. తొలుత చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి మహిళలకు అధిక ప్రాధన్యత కల్పించి ఆర్థిక భరోసా కల్పించే విధంగా అండగా ఉన్న మెనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర మహిళా నాయకురాలు వంగలపూడి అనితతో సరోజని పలు విషయాలు చర్చించారు.

రాజీవ్‌నగర్‌లో పోలీసుల అవగాహన

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం పంచాయితీ రాజీవ్‌నగర్‌లో శుక్రవారం రాత్రి రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సై శివయ్యలు గ్రామస్తులకు పలు విషయాలపై అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా సీఐ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో మోసాలు చేస్తున్నారని జాగ్రత్తగా ఉండాలన్నారు. కొత్త వ్యక్తులు గ్రామంలోకి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.